క్లుప్తంగా

'అంబేడ్కర్'కు క్షీరాభిషేకం



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించి, నివాళులు అర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా భూపతిరెడ్డి విజయం సాధిస్తే అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, విజయోత్సవాలు జరుపుకుంటామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన మేరకు కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సాయారెడ్డి, లింబాద్రి, బాబుప్రసాద్, రాము, మధు, వినేష్, రాజేశ్వర్, వంశీ, శ్రీకాంత్, నిఖిల్ ఉన్నారు.

జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం



నిజామాబాద్ రూరల్(జక్రాన్‌పల్లి): విద్యార్థులు, యువత జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ప్రతినిధి అనిల్ కుమార్ పేర్కొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ గ్రామంలో సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జార్జిరెడ్డి కలలు కన్న సమ సమాజం కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు ప్రణయ్, మమత, రక్షిత, ఐశ్వర్య, మీనాక్షి, గోపాల్, సతీష్ పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం



నిజామాబాద్‌రూరల్: మండలంలోని కొండూరు గ్రామంలో మంగళవారం వాయుపుత్ర యువజన సంఘం, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ అశోక్ కుమార్ పోటీలను ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యూత్ వీక్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. యువకులకు సీనియర్, జూనియర్ విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, క్యారమ్స్, చెస్, మహిళలకు ముగ్గుల పోటీలు ఉంటాయని వెల్లడించారు. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. సంఘ ప్రతినిధులు అభిలాష్, నితిన్‌చారి, రిషికేష్, రవి, ఆదిత్య, అరవింద్, రఘు, చిరంజీవి, నితిన్, ప్రశాంత్,సాగర్, బాలు ఉన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి



ఖలీల్‌వాడి: నగరంలో ఈనెల 18న నిర్వహించనున్న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అర్బన్ టీడీపీ కన్వీనర్ అంబికా సత్యనారాయణ తెలిపారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం, రక్తదానం, పలు సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దుబ్బాలో జరిగే అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రేంజర్ల సురేష్, బండారి గంగాధర్, కొయేడి నర్సింలు గౌడ్, ఎండీ రఫిక్‌ఖాన్, లవంగా రాజు, మల్లారెడ్డి, లక్ష్మీ యాదవ్, గంగోనే రాజేశ్వర్, సర్ఫరాజ్, సలీం, జాఫర్, వసీం పాల్గొన్నారు..

బాగులుకు ఘన నివాళి



ఖలీల్‌వాడి: తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నాయకుడు, అమరుడు బిల్ల బాగులుకు సంఘ నాయకులు ఘన నివాళి అర్పించారు. మంగళవారం బిల్ల బాగులు వర్ధంతి సందర్భంగా కోటగల్లిలోని శ్రామికభవన్‌లో సంఘ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. బీడీ కార్మికుల కోసం బాగులు చేసిన పోరాటాలను కొనియాడారు.నాయకులు నరేందర్, రాజేశ్వర్, వెంకన్న, సుధాకర్, మల్లేష్, కిషన్, సాయరెడ్డి, మురళి, గణేష్, గంగాధర్, నర్సయ్య ఉన్నారు.



నగరంలో పతంగులు ఎగురవేస్తున్న యువకులు



సిరికొండలో ఇంటి ముందు పాలు పొంగిస్తున్న కుటుంబ సభ్యులు



నగరంలో ముగ్గు వేస్తున్న యువతి



నగరంలో ఆకట్టుకుంటున్న ముగ్గు

సంబురంగా సంక్రాంతి వేడుకలు

డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్‌రూరల్/నిజామాబాద్‌నాగారం/సుభాష్‌నగర్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో సోమవారం మకర సంక్రాంతి పండుగను ప్రజలు సంబురంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మహిళలు, యువతులు వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి నోములను నోచుకున్నారు. పండగ సందర్భంగా పిండి వంటలను చేశారు. పిల్లలు, యువకులు పతంగు (గాలిపటాలు)లను ఎగరవేస్తూ ఆనందంగా గడిపారు. మంగళవారం ప్రజలు కనుమ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిండి వంటలు చేసుకుని కుటుంబసభ్యులు, బంధు మిత్రులతో కలిసి భోజనాలు చేశారు. సంక్రాంతి కనుమ సందర్భంగా మటన్, చికెన్ షాపుల వద్ద రద్దీ బాగా పెరిగింది.

గాలిపటాలు ఎగురవేసిన అర్బన్ ఎమ్మెల్యే..

నగరంలోని సంజీవయ్యకాలనీ ఎల్లమ్మగుడి వద్ద స్థానిక యువకులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం గాలిపటాలు ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ వచ్చిందంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయన్నారు. చిన్నతనంలో తోటి స్నేహితులతో కలిసి గాలిపటాలు ఎగురవేసి సందడి చేసేవారమని పేర్కొన్నారు. యువకులతో కలిసి గాలిపటాలు ఎగురవేయడం సంతోషంగా ఉందన్నారు. చైనా మాంజాలు వాడొద్దని, యువత ఈవిషయాన్ని గమనించాలని సూచించారు. ప్రజలంతా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, రాకేష్, బొట్టు వెంకటేష్, టింటౌజ్ శ్రీనివాస్, మురళీకృష్ణ, ఇల్లెందుల ప్రభాకర్, భాస్కర్, హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో క్రీడాపోటీలు

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పిల్లలకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఆర్‌ఎస్సై బొల్లారం సుమన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు కొనసాగాయి. బాలురకు స్లో సైకిలింగ్ పోటీలు, బాలికలకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వీడీసీ సభ్యులు, యువకులు, మహిళలు సహకరించారు. విజేతలకు బొల్లారం సుమన్ బహుమతులు అందజేశారు. యువకులు సంతోష్, రాజు, హరీష్, దాస్, రంజిత్, రమేష్, తేజ, సాయిలు, అజయ్ పాల్గొన్నారు.



నగరంలో ముగ్గు వద్ద కుటుంబ సభ్యులు



వినాయక్ నగర్‌లో ముగ్గు వద్ద చిన్నారి



నగరంలో చిన్నారికి భోగి పండ్లు పోస్తున్న మహిళ..



ముగ్గు వేస్తున్న యువతి





బర్దిపూర్ గ్రామంలో వివిధ రంగులతో ముగ్గు వేస్తున్న యువతులు. నగరంలోని కోటగల్లిలో..





సుభాష్‌నగర్, పడకల్ గ్రామంలో వివిధ ఆకృతుల్లో వేసిన ముగ్గులు



నిజామాబాద్ పట్టణంలో..



ధర్మారం(బి) గ్రామంలో..





డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



సిరికొండ మండల కేంద్రంలో..

22న ప్రతి ఇంట్లో అయోధ్య పండుగ



బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పాల్గొన్న నేతలు

- 20న ఆలయాల శుద్ధి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: అయోధ్యలోని శ్రీ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈనెల 22న ప్రతి ఇంట్లో దీపావళి వలే అయోధ్య పండుగ జరుపుకోవాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కో కన్వీనర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఈనెల 18న ఖిల్లా రామాలయం శుద్ధి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. 20న నగరంలోని అన్ని పురాతన ఆలయాలను శుద్ధి చేస్తామన్నారు. 22న ఉదయం 6గంటల నుంచి ఖిల్లా రామాలయంలో పూజాకార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రాముల వారికి అభిషేకం, హోమం, సీతారాముల కళ్యాణం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అక్కడే అయోధ్య రామమందిరం నుంచి ప్రసారమయ్యే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షిస్తామన్నారు. 22న సాయంత్రం నగరంలోని శంభుని గుడి చుట్టూ 1500 మంది మహిళలతో దీపారాధన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామన్నారు. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి అయోధ్య రాముల వారిని తరించాలని, ఈ మహోత్తరమైన కార్యక్రమానికి ప్రతిఒక్కరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా నాయకులు, కుల సంఘాలు, ఇందూరు ప్రజలను స్వాగతిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు మాస్టర్ శంకర్, శివ ప్రసాద్, నారాయణ యాదవ్, బద్ధం కిషన్, గిరిబాబు, రోషన్, పుట్ట వీరేందర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు మంచిప్పలో వాలీబాల్ పోటీలు

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం నిర్వహించనున్నట్లు జై భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోటీలు కొనసాగుతాయన్నారు. అనంతరం విజేతలకు ప్రముఖులతో బహుమతులు ప్రదానం చేస్తామని సాయిరాం పేర్కొన్నారు.

21న డిచ్‌పల్లి మండల కాంగ్రెస్ సమావేశం

డిచ్‌పల్లి: మండలంలో ఈనెల 21న కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నడిపల్లి శివారులోని గాయత్రి ఎన్‌క్లేవ్ సమీపంలోని గెస్ట్‌హౌస్‌లో సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్/డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లాలోని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ పేర్కొన్నారు. ఈమేరకు ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, నగరంలోని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 20 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువున్న విద్యార్థులు అర్హులన్నారు.

19న మండల సమావేశం

రుద్రూర్: కోటగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 19న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మనోహర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండల పరిషత కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీ పీ వల్లేపల్లి సునీతశ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఉంటుందని, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మాక్లూర్ సొసైటీ చైర్మన్ ఎన్నిక వాయిదా

మాక్లూర్: సహకార సొసైటీ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక బుధవారం నిర్వహించాల్సి ఉండగా, ఎన్నిక ప్రక్రియ వాయిదా పడినట్లు డీసీవో సింహాచలం మంగళవారం తెలిపారు. స్టేట్ కార్పొరేషన్ నుంచి మంగళవారం రాత్రి అందిన ఆదేశాల మేరకు ఎన్నిక ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి వచ్చే ఆదేశాల మేరకు తరువాత ఎన్నిక నిర్వహిస్తామని డీసీవో వెల్లడించారు.

నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని ఆంధ్రనగర్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరిస్తారని సర్పంచ్ నాయకుడు రామారావు, ఎంపీటీసీ గింజుపల్లి రాధాశ్రీనివాస్ తెలిపారు.

ఆధ్యాత్మికం

మోపాల్‌లో ఆలయాల శుద్ధి



మోపాల్: ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు మండలకేంద్రంలోని హనుమాన్, ఇతర గ్రామ దేవతల ఆలయాలను బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవి ఆధ్వర్యంలో మంగళవారం శుద్ధి చేశారు. ఆలయాల పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. 22న అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయాలను శుద్ధి చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈమేరకు గ్రామంలోని అన్ని ఆలయాలను శుభ్రం చేశామని రవి తెలిపారు. బీజేపీ నాయకులు, యువకులు ఉన్నారు.

సంక్రాంతి నోములు



ధర్పల్లి: మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు సంక్రాంతి నోములను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు శివపార్వతులు, సూర్యదేవుడు, వీరభద్ర స్వామి, గౌరీదేవి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నోములు నోచుకున్నారు. అలాగే ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం నిర్వహించారు. సంక్రాంతి రోజు పంచ కళ్యాణోత్సవం నిర్వహిస్తే అందరికి శుభం జరుగుతుందని సంఘం సభ్యులు పేర్కొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

బోధన్: సంక్రాంతిని పురస్కరించుకొని సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ అధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 మంగళవారం ముగిసింది. ఉమ్మడి బోధన్ మండల స్థాయి టోర్నీని మూడేళ్లుగా సొసైటీ చైర్మన్ నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మొత్తం 28 టీములు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో సాలూర, పెగడాపల్లి టీంలు తలపడగా, సాలూర టీం విజయం సాధించింది. విన్నర్, రన్నర్ జట్లకు నగదు ప్రోత్సాహకం, షీల్డ్‌లను సర్పంచ్ భుయ్యాన్ చంద్రకళ, సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ అందజేశారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	90	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	16	30
జిర్నికాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	40	60
వంకాయ	25	50	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,050	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	59,060		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గుంటూరుకారం -10.25,1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	నా సామిరంగ(తెలుగు)-10.20,1.25 హనుమాన్(తెలుగు)-7.20 సైంధవ్(తెలుగు)-10.35
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు)-10.30, 4.20 సైంధవ్(తెలుగు)- 1.35,7.35 నా సామిరంగ(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గుంటూరుకారం-9.20,12.40, 4.00,7.20,10.40
స్క్రీన్-2	హనుమాన్(తెలుగు)-9.00,12.20, 3.40,7.00,10.20
స్క్రీన్-3	నా సామిరంగ(తెలుగు)-9.50 సలార్(తెలుగు)-1.00 సైంధవ్(తెలుగు)-4.35,7.35, 10.35
స్క్రీన్-4	మేరీకిస్మస్(తెలుగు)-10.00
నా సామిరంగ -1.05,4.15,7.15,10.25	
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	నా సామిరంగ(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	సైంధవ్(తెలుగు)

పేద విద్యార్థికి చేయూత



నిజామాబాద్‌నాగారం: నవీపేట్ మండలం దర్యాపూర్ గ్రామానికి చెందిన సిద్ధార్థ్ అనే పేద విద్యార్థి ఇటీవల ఓ ప్రయివేటు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. దీంతో మంగళవారం నగరంలోని లయన్స్ కార్యాలయంలో విద్యార్థి తండ్రి గంగాధర్‌కు రూ.11వేలు ఆర్థిక సాయాన్ని క్లబ్ ప్రతినిధులు అందజేశారు. కరిపె రవీందర్, లక్ష్మీనారాయణ, జిల్కర్ విజయానంద్, గంగాదాస్, రవిందర్, లింబాద్రి, రాఘవేందర్ పాల్గొన్నారు

పేదలకు దుస్తుల పంపిణీ



సుభాష్‌నగర్: నగరంలోని నిరుపేదలకు కిసాన్ ఫ్యాషన్ మాల్ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఉదయ్ కుమార్, ప్రణయ్‌కుమార్, వినయ్‌కుమార్ ఉన్నారు.